8న జాబ్‌మేళా

పోచమ్మమైదాన్, నవంబర్ 4: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 8న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ఐహెచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వంద స్టోర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు పదో తరగతి నుంచి డిగ్రీ ఉత్తీర్ణత, పది అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణత, వంద ఎంటర్‌టైన్‌మెంట్ సర్వీసు కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు పదోతరగతి నుంచి డిగ్రీ ఉత్తీర్ణత, ఐదు చొప్పున టెక్నీషియన్స్, స్టేషన్ అసోసియేట్ పోస్టులకు డిప్లొమా/ఐటీఐ ఎలక్ట్రీషియన్ ఉత్తీర్ణత కలిగి ఉండాలని వివరించారు. ఆసక్తి ఉన్న వారు బయోడేటాతోపాటు విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్‌లతో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు వరంగల్ ములుగు రోడ్డులోని బాలుర ఐటీఐ ఆవరణలోని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో జరిగే జాబ్‌మేళాకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు సెల్‌నంబర్ 7093168464 సంప్రదించాలని సూచించారు.

పాకాల ఆయకట్టులో వరికోతలు షురూ

ఖానాపురం, నవంబర్ 4: జిల్లాకే ధాన్యాగారమైన పాకాల ఆయకట్టులో వరికోతలు ప్రారంభమయ్యాయి. వానాకాలం సీజన్‌లో పాకాల ఆయకట్టులో 30వేల ఎకరాల్లో వరి సాగుచేశారు. ముందస్తు నాట్లు వేసుకున్న రైతుల పొలాలు కోతకు రాగా హార్వెస్టర్లతో కోతలు చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే కోతలు జోరందుకోనున్నాయి. ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగానే ఉన్నాయని రైతులు తెలిపారు. కాగా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడం గమనార్హం.

ఉరేసుకొని ఆత్మహత్య

వరంగల్ చౌరస్తా, నవంబర్ 4: అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మామునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవోదయ స్కూల్‌లో పనిచేస్తూ పెన్నన్‌పుర ప్రభుత్వ వసతిగృహం (క్వార్టర్స్)లో నివసిస్తున్న ఎండీ వసీమ్ అహ్మద్ సోమవారం ఉదయం తన గదిలో ఉరేసుకున్నాడు. వేలాడుతుండగా గమనించిన కుమారుడు ఖాజా ఇంమ్రోజ్ స్థానికుల సాయంతో ఉరి తొలగించి ఎంజీఎం దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి, కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉద్యమకారుల జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

రాయపర్తి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని సన్నూరుకు చెందిన సుధగాని వెంకటేశ్వర్లు నియామకమయ్యారు. ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **CHANDRAMATHI DEVI IDULAPURAM** (Old Name) W/o **BOLLOJU VENKATESHWARLU** R/o H.No. 6-8-76, Brahmanawada, Hanamkonda, Hanumakonda Dist., TG., India Pin-506001 declare that I changed my name from **CHANDRAMATHI DEVI IDULAPURAM** (Old Name) to **PAVANI CHANDRAMATHI DEVI BOLLOJU** (New Name) and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- కలెక్టర్‌తో కలిసి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నర్సంపేట రూరల్, నవంబర్ 4: కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణం ద్వారకపేటలోని ఉమామహేశ్వరి కాటన్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సత్యశారదతో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పత్తిని సీసీఐకి అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, తహసీల్దార్ రాజేశ్ ఉన్నారు.

నర్సంపేట రూరల్: ద్వారకపేటలో పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద

'ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేస్తే రైతులు ఊరుకోరు'

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని సహకార సంఘం డబ్బులను పాలకవర్గం ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తే రైతులు ఊరుకోరని, డీసీఓ అనుమతితోనే ఖర్చు చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు స్వల్పకాలిక రుణాలను అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాధవ రెడ్డి, కలెక్టర్ శారదాదేవి ప్రారంభించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టా పాస్ బుక్ ఉన్న రైతులకు ఎకరానికి రూ.50వేల చొప్పున స్వల్పకాలిక రుణాలు అందించాలని సూచించారు. ఎలాంటి అవకతవకలు జరగరాదన్నారు. సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రూ.2కోట్ల కమీషన్ వస్తుందని, రుణమాఫీతో వచ్చిన డబ్బులు కూడా ఉన్నాయని, వాటిని సహకార సంఘం, రైతుల అభ్యున్నతికి వినియోగించాలని పాలకవర్గానికి సూచించారు.

నెక్కొండలో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

నెక్కొండ: మండల కేంద్రంలోని మార్కెట్‌లో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, సీపీవో సుశీల్‌కుమార్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎస్సై మహేందర్, మార్కెట్ మాజీ చైర్మన్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణకుమార్ పాల్గొన్నారు.

సర్వేలో తప్పులకు తావివ్వొద్దు : జడ్పీ సీఈఓ

సంగెం, నవంబర్ 4: సర్వేలో తప్పులకు తావివ్వొద్దని జడ్పీ సీఈఓ రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం ఉపాధ్యాయులకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణా కార్యక్రమం ఎంపీడీఓ రవీందర్ అధ్యక్షతన జరిగింది. జడ్పీ సీఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు ముందుగా ఇంటింటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని, ఆ తర్వాత సర్వే చేపట్టాలన్నారు. రోజూ పది కుటుంబాల చొప్పున సర్వే చేయాలన్నారు. ఏదైన తెలియకపోతే మండల నోడల్ అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. సీపీఓ గోవిందరాజులు, డీఎల్‌పీఓ వేదవతి, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీఓ కొమురయ్య, సంగెం పీఏసీఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ రాంరెడ్డి

బొమ్మలగుడిలో నిర్మాణాల కూల్చివేత

ఇరువర్గాల మధ్య ఘర్షణ

కరీమాబాద్, నవంబర్ 4: ఆలయంలో పాత కమిటీలు, కొత్త కమిటీలు అధికార పార్టీ నాయకులమంటూ ఎవరికి వారే పెత్తనం చెలాయిస్తున్నారు. కరీమాబాద్‌లో బొమ్మలగుడిలో అభివృద్ధి పేరుతో కొందరు ఆలయ నిర్మాణాలను కూల్చేశారు. దీంతో స్థానిక యువకులు సోమవారం నిలదీశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. గొడవపై పోలీసులకు సమాచారం అందించినట్లుగా తెలిసింది. కొంత కాలంగా బొమ్మలగుడి టెండర్ డబ్బుల విషయంలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు దేవాదాయ శాఖ అధికారులకు తెలియకుండా ఆలయ అభివృద్ధి పేరుతో చందాలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ప్రజాధనంతో నిర్మించిన కమ్యూనిటీహాల్‌లు ఇప్పటికే నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పటికైనా బొమ్మలగుడిపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

గిర్మాజీపేట/దుగ్గొండి, నవంబర్ 4: రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోమవారం శివనగర్‌లోని తన ఇంటి ఆవరణలో ఆవిష్కరించారు. ఈసంపెల్లి సంజీవ, మంద శ్రీధర్‌రెడ్డి, బొల్లం సంజీవ్, మడికొండ బాబు, సదానందం, జిలుకర స్వామి, కల కొట్ల జయరామ్, యాకూబ్, సంజీవ్, రమేశ్, శివ, యాసిన్ పాల్గొన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ఆటోడ్రైవర్ల మహాధర్నాను విజయవంతం చేయాలని టాడు వరంగల్ జిల్లా నాయకుడు మోడెం విద్యాసాగర్ దుగ్గొండి మండల కేంద్రంలో పిలుపునిచ్చారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

మాజీ సర్పంచ్‌ల అరెస్టులు శోచనీయం

రాయపర్తి, నవంబర్ 4: మాజీ సర్పంచ్‌లను రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్ట్ చేయించడం శోచనీయమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమాలతో గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచ్‌లను రేవంత్‌రెడ్డి సర్కార్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మండల నాయకులు రంగు కుమార్, మాజీ సర్పంచ్‌లు గారె నర్సయ్య, బోనగిరి ఎల్లయ్య, కుక్కల భాస్కర్, చిన్నాల రాజ బాబు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, కుందూరు యాదగిరిరెడ్డి, బాషబోయిన సుధాకర్,భూక్యా రవినాయక్, పనికర కుమార్, లింగం పాల్గొన్నారు.

రాయపర్తిలో మాట్లాడుతున్న నర్సింహనాయక్

రంగనాథస్వామి ఆలయ స్థలం సర్వే

కాశీబుగ్గ, నంబర్ 4: గ్రేటర్ వరంగల్ కాశీబుగ్గ ప్రాంతంలోని ప్రసిద్ధ శ్రీరంగనాథస్వామి ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీహాల్, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం పక్కనున్న ఖాళీ స్థలంలో కల్యాణ మండపం నిర్మించేందుకు సోమవారం దేవాదాయశాఖ ఇంజినీరింగ్ అధికారులు సర్వే నిర్వహించారు. మంత్రి సురేఖ ఆదేనుసారం సర్వే చేసినట్లు తెలిపారు. దేవాదాయశాఖ ఈవో నెక్కంటి వెంకట్రావు, ఏఈ సునిల్, మాజీ కౌన్సిలర్ అంబి సాంబరాజు పాల్గొన్నారు. కాగా, కాశీవిశ్వేశ్వర రంగసాథస్వామి ఆలయం పక్కనున్న ఖాళీ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడేందుకు కృషి చేస్తానని న్యాయవాది సాంబారి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

టీచర్ల సమస్యలు పీఆర్‌టీయూతోనే పరిష్కారం

టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి

నెక్కొండ, నవంబర్ 4: ఉపాధ్యాయుల సమస్యలు పీఆర్టీయూతోనే పరిష్కారం అవుతాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పీఆర్టీయూతోనే 30శాతం ఫిట్‌మెంట్, మెరుగైన పీఆర్సీని సాధించినట్లు తెలిపారు. 20వేల మందికి ప్రమోషన్లు ఇప్పించినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించి ఉపాధ్యాయులకు ఎంఈఓ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్, ఉప విద్యాశాఖాధికారి, డైట్ లెక్చరర్‌లుగా పదోన్నతులు సాధించామన్నారు. ఉపాధ్యాయులంతా ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్దుల్ గఫార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలోత్ ప్రతాప్‌సింగ్, కర్ర యాకుబ్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాపోలు యాకయ్య, టి.రవీంద్రనాథ్, రాష్ట్ర బాధ్యుడు గురిజాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల బాధ్యులు అయిలయ్య, రామ కృష్ణ, యుగంధర్, నాగరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న పుల్లం దామోదర్

నర్సంపేటలో ప్రచారం

నర్సంపేట: టీచర్లు, అధ్యాపకుల సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లం దామోదర్ అన్నారు. నర్సంపేటలోని పలు పాఠశాలల్లో ఆయన మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏల సాధనకు, మంచి పీఆర్‌సీ సాధించేందుకు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వర్, జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, కోడం సాంబయ్య, శీలం మల్లయ్య, గుడి వాడ అశోక్, నాగేందర్ పాల్గొన్నారు.

మాదన్నపేట కాల్వ వరద కట్టలు కూల్చివేత

నర్సంపేట, నవంబర్ 4: నర్సంపేట పట్టణంలో నుంచి వెళ్తున్న మాదన్నపేట కాల్వ వరద నీరు పొంగి ఇళ్లలోకి రాకుండా కట్టిన కట్టలను ఇరిగేషన్ అధికారులు మరమ్మతుల్లో కూల్చేస్తున్నారు. ఈ కాల్వ గత వర్షాల వల్ల వరద ఉప్పొంగి ఇళ్లలోకి నీరు వచ్చింది. దీంతో మున్సిపల్ అధికారులు వచ్చి కాల్వలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఆతర్వాత స్థానిక ప్రజలు తమ ఇళ్లలోకి నీరు రాకుండా సొంత ఖర్చుతో కట్టలు కట్టారు. ఇరిగేషన్ అధికారులు చెప్పడం వల్లే కట్టలు కట్టామని స్థానికులు అంటున్నారు. ఇప్పుడు మరమ్మతులు చేస్తున్న ఇరిగేషన్ అధికారులు వాటిని తొలగిస్తున్నారు. దీంతో మళ్లీ వర్షాలు పడితే వరద నీరు ఇళ్లకు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు శాశ్వతమైన కట్టలను నిర్మించాలని కోరారు.

తేమ శాతాన్ని పరిశీలిస్తున్న జేడీఎం ఉప్పుల శ్రీనివాస్

12శాతం తేమ ఉన్న పత్తి తీసుకురావాలి

కాశీబుగ్గ, నవంబర్ 4: సీసీఐ మద్దతు ధర పొందేందుకు రైతులు 8 నుంచి 12 శాతం లోపు ఉన్న పత్తిని రైతులు తీసుకురావాలని జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ సూచించారు. సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో వాహనాల్లో వచ్చిన లూజు పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాణ్యత గల పత్తి తీసుకువస్తే మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. డీఎంఓ వొడితల పద్మావతి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కలకోట సురేఖ, కార్యదర్శి పోలెపాక నిర్మల పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

పర్వతగిరి/వర్ధన్నపేట, నవంబర్ 4: మండల కేంద్రంతోపాటు కల్లెడ, అన్నారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో, ముంజాల కుంట తండాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దార్ వెంకటస్వామి, ఏపీఎం కృష్ణమూర్తి, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్‌గౌడ్, పిన్నింటి అనిల్‌రావు, సునీల్ రావు, మాజీ ఎంపీటీసీ మహేంద్ర, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. మండల కేంద్రానికి చెందిన మునిగె మీనాక్షి ఎంబీబీఎస్ సీటు సాధించగా ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి శాలువాతో సత్కరించారు. వైద్య విద్య పరికరాలను అందించారు. ఆమె తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి ఆర్థికసాయం అందించారు. ఆమెతో కలిసి వారి ఇంట్లో భోజనం చేశారు. వర్ధన్నపేట మండలం చెన్నారంలో ప్రగతి సేవా సమితి, బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. వాటర్‌ప్లాంట్ వద్ద బోరుకు నిధులు కేటాయిస్తానని చెప్పారు.

ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

అవెన్యూ ప్లాంటేషన్‌కు సిద్ధం కావాలి

గీసుగొండ, నవంబర్ 4: రోడ్డుకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్‌కు అధికారులు సిద్ధం కావాలని డీఎఫ్‌వో అంజుఅగర్వాల్ అన్నారు. మండలంలోని మచ్చాపురం నుంచి లక్ష్మీపురం వరకు నూతన రోడ్డు వెంట ప్లాంటేషన్ అటవీశాఖ అధికారులు చేపడుతున్న పనులను సోమవారం పరిశీలించి మాట్లాడారు రేంజర్ సందీప్, జగ్గయ్యనాయక్, బీట్ ఆఫీసర్ సమ్మయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

ప్రజావాణి వేదికగా సమస్యలు పరిష్కారం

కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, అక్టోబర్ 4: ప్రజావాణి వేదికగా ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని కలెక్టర్ సత్యశారద అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణికి 87 దరఖాస్తులు రాగా, అందులో 34 రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయి. డీఆర్డీఏ 8, జీడబ్ల్యూఎంసీ 9, వరంగల్ కలెక్టరేట్ ఆఫీస్ సూరింటెండెంట్‌కు సంబంధించిన 10 దరఖాస్తులు వచ్చాయి. ఆమె మాట్లాడుతూ గత వారం సమర్పించిన దరఖాస్తుల్లో ఎక్కువగా పెండింగ్‌లో ఉంటే వాటిని పరిష్కరించాలన్నారు. పరిష్కారం వీలులేకుంటే కారణాలను వివరించాలన్నారు. డీఆర్వో విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి పాల్గొన్నారు. కాగా, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద గ్రీవెన్స్ సెల్ దరఖాస్తులను ఉచితంగా రాశారు. ఎం సదానందం, గోవర్ధన్, రాజేంద్రప్రసాద్, రాజ మౌళి, సత్యనారాయణ, విజయకుమారి పాల్గొన్నారు.

బల్దియా గ్రీవెన్స్ వెలవెల

వరంగల్: బల్దియా గ్రీవెన్స్ కమిషనర్, వింగ్ అధికారులు రాకపోవడంతో వెలవెల పోయింది. ఉన్నతాధికారులకు వినతులు అందిస్తేనే పరిష్కారం కావడం లేదని, ఇక కింది స్థాయి అధికారులకు ఇస్తే లాభమేంటని ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు పెద్దగా ఆసక్తి చూపలేదు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో గ్రీవెన్స్‌లో అదనపు కమిషనర్ జోనా అర్జీలను స్వీకరించారు. గ్రీవెన్స్‌లో సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, హెచ్‌వో రమేశ్, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, ట్యాక్సేషన్ అధికారి బిర్రు శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, బల్దియా కార్యదర్శిగా లక్క అలివేలు సోమవారం బాధ్యతలు చేపట్టారు. క్యాంపు కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను మర్యాదపూర్వకంగా కలిశారు. బల్దియా కార్యదర్శిగా పనిచేసిన విజయలక్ష్మి ఇటీవల వరంగల్ అదనపు కలెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. మహబూబాబాద్ ఆర్డీవోగా ఉన్న అలివేలు బల్దియా కార్యదర్శిగా బదిలీపై వచ్చారు.

చెన్నారావుపేట: పోలీసులు అరెస్ట్ చేసిన మండలంలోని మాజీ సర్పంచ్‌లు

నల్లబెల్లి: నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు అరెస్ట్ చేసిన మాజీ సర్పంచులు

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌ల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న జిల్లాలోని తాజా మాజీ సర్పంచ్‌లను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శాంతియుత పద్ధతిలో నిరసన తెలిపేందుకు వెళ్తుండగా అక్రమంగా అరెస్ట్ చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకూ పోరాడుతామన్నారు. – నమస్తే, నెట్‌వర్క్

సంగెం: పోలీసుస్టేషన్‌లో అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లు

పర్వతగిరి: పోలీసు స్టేషన్‌లో మాజీ సర్పంచ్ రాజు యాదవ్ అరెస్ట్ చూపుతున్న పోలీసులు

కాశీవిశ్వేశ్వర ఆలయంలో మహాన్యాస రుద్రాభిషేకం

కాశీబుగ్గ/గిర్మాజీపేట, నవంబర్ 4: నగరంలోని కాశీబుగ్గ ప్రాంతంలో ప్రసిద్ధ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాస తొలి సోమవారం సందర్భంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, గుండేటి వెంకటేశ్వర్లు, పోషాలు, నాగమల్ల పంచాక్షరయ్య, మౌటం శ్రీను, గంజి సాంబయ్య పాల్గొన్నారు. కాగా, మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ దంపతుల పేర 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూచన రవీందర్, కుసుమ సతీష్, పల్లకొండ రాజమణి, గోసికొండ రాజు, వెంకటేశ్వర్లు, అంకం కల్యాణ్, మార్త మోహన్, ఈఓ వెంకట్రావ్ పాల్గొన్నారు. కాగా, నగరంలోని ఆకారపువారిగుడి, శ్రీరామలింగేశ్వరాలయాలు శివనామస్మరణతో హోరెత్తాయి. స్టేషన్‌రోడ్‌లోని ఆకారపు వారి గుడిలో మహాకాళేశ్వరుడి అలంకరణలో కాశీవిశ్వేశ్వర స్వామి దర్శనమిచ్చారు. ప్రధానార్చకులు లంకా శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ ఫౌండర్, ట్రస్టీ ఆకారపు హరీశ్‌కుమార్–స్వాతి దంపతులు ఏర్పాట్లుచేశారు.



మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేస్తున్న దృశ్యం

అయోధ్య యంత్రానికి ప్రత్యేక పూజలు

కాశీబుగ్గ, నవంబర్ 4: వచ్చే ఏడాది అయోధ్యలో గోవిందానంద సరస్వతి స్వామి చేతులమీదుగా ప్రతిష్ఠాపన చేయనున్న యంత్రాన్ని కాశీబుగ్గలోని శ్రీకాశీవిశ్వేశ్వర రంగనాథస్వామి ఆలయానికి తీసుకువచ్చారు. ఈ యంత్రాన్ని స్థానికులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.

ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పూజలు

వర్ధన్నపేట, నవంబర్ 4: వర్ధన్నపేట ఆకేరువాగు ఒడ్డున ఉన్న ఇల్లంద శ్రీరాజరాజేశ్వరాలయంలో సోమవారం ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సారయ్య దంపతులు, కుటుంబ సభ్యులు శివలింగానికి అభిషేకాలు చేశారు. అర్చకుడు నటరాజశర్మ సారయ్య పూజల తర్వాత ఆశీర్వచనాలు అందజేశారు. కాగా, కార్తీక సోమవారం కావడంతో రాజేశ్వరాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో అభిషేకాలు చేశారు.

అభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ సారయ్య

జాతీయ సెమినార్‌ను విజయవంతం చేయాలి

నర్సంపేట రూరల్/ దుగ్గొండి, నవంబర్ 4: ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద